పాఠక మహాశయులకు విజ్ఞప్తి

సాయి సూర్య తెలుగు దిన పత్రిక

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న

సాయి సూర్య తెలుగు దిన పత్రిక లో

అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి

వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబరు సంప్రదించగలరు.
9100900931, 9949360937, 9100900918

సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931

సంపుటి : 01 సంచిక : 08 ఎడిటర్ : పోలగోని రాజేష్ శుక్రవారం, జనవరి 31, 2025, పేజీలు - 8 వెల 4/-



# జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

● రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

న్యూఢిల్లీ, జనవరి సూర్య టుడే జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ నివాళి



హైదరాబాద్,జనవరి30: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



# హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

న్యూఢిల్లీ, జనవరి 30: రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

# ఉపాధి పనుల్లో అపశృతి

● బండరాళ్లు పడి తల్లీ కూతుళ్ల మృతి

● ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి



సిద్దిపేట,సూర్య టుడే ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన అక్కన్నపేట మండలంలో గురువారం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలోని గుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో బండరాళు కూలి కందారపు సరోజన (50), తన కూతురు అన్నాజి మమత (35)లపై పడడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురికి పలు గాయాలయ్యాయి. రోజువారీ గానే ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కింద ఉన్న మట్టి కదిలి బండరాళ్లు మీద పడడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు పనిచేస్తున్న ఐదుగురు కూలీలకు గాయాలు కావడంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వాసాల సతీష్, సీఐ కొంగ్ర శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్రమంలో పని ప్రదేశాన్ని ప్రమాద పరిస్థితుల్లో ఉందో లేదో అని గమనించకుండా

వివరాలు 2లో

# కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం



లక్నో,సూర్య టుడే ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాధ ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు






# అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా : హరీశ్‌రావు

హైదరాబాద్,సూర్య టుడే జీహెచ్‌ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజా స్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పంజాబ్ సిఎం నివాసం వద్ద పోలీసుల మోహరింపు

- ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి




# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

● ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

● సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ

● విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



న్యూఢిల్లీ, జనవరి 30: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రా రంభం కానున్నాయి.తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు.

వివరాలు 2లో

## పంజాబ్ సిఎం నివాసం వద్ద పోలీసుల మొహరింపు

### - ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి

/న్యూఢిల్లీ, జనవరి 30: దేశ రాజధాని ఢిల్లీలోని పంజాబ్ (ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసం వద్ద పోలీసు బలగాలు మోహరించారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించేందుకు వచ్చారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ' ముఖ్యమంత్రి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. కానీ, భాజపా చేసిన తప్పు లను, ఆ నేతలను మాత్రం పట్టిం చుకోవడం లేదు. పట్టపగలే ఆ భాజపా నేతలు డబ్బు, పాదరక్షలు ఇలా వస్తువులను ప్రజలకు పంచేందుకు వెళుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటి పైకి రైడ్ చేసేందుకు వచ్చారు' అని ఆతిశీ ఆరోపించారు. పోలీసుల మోహరింపులపై స్పందించిన ఆప్ నేతలు.. భాజపాపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మరోవైపు.. ఈ ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు స్పందించారు. తాము సీఎం నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదన్నారు. సి-విజిల్ పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కోసం రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని పోలీసు బృందం పంజాబ్ సీఎం నివాసానికి రావాల్సి వచ్చిందని పోలీసు ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. అయితే.. అక్కడున్న భద్రతా సిబ్బంది పోలీసుల బృందాన్ని దర్యాప్తు చేసేందుకు అనుమతించలేదని తెలిపారు.

## ఉపాధి పనుల్లో అపశృతి

(మొదటి పేజీ తరువాయి)

ఫీల్ అసిస్టెంట్ వెంకటస్వామి పని చేయించడాన్ని స్థానికులు ఆయన పనితీరును తప్పు పట్టారు. ఉన్నతాధికారులు కూడా జరుగుతున్న పనిని పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ ఘోర ప్రమాదానికి దారితీసిందని నాయకులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడినట్టు వెల్లడించారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించి తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘటనపై కలెక్టర్ మను చౌదరితో చరవాణిలో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## జిహెచ్ఎంసిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

### - పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

/హైదరాబాద్,జనవరి30: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు



మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తా మన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్ధిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు

/హైదరాబాద్,జనవరి30:రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో



ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగ తంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్ రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

### - మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు

నిజామాబాద్,జనవరి30: కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్



కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు

/హైదరాబాద్,జనవరి30: రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. ఐజీతీజీ ంణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు

## సికింద్రాబాద్‌లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

/హైదరాబాద్,జనవరి30: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 24 కిలోల గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి కూకట్‌పల్లికి తరలిస్తుండగా వీటిని పట్టుకున్నామని, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గోర్ సాహును అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల హాస్టళ్లు ఎక్కువగా ఉండే కూకట్‌పల్లి ప్రాంతంలోని ఓ టీ స్టాల్‌లో ఈ ముఠా గంజాయి చా÷-లకెట్లు విక్రయిస్తు?న్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని అంచనా.

## నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే.

## పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

- పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం
- బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం

/హైదరాబాద్,జనవరి30: ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికిగాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్-ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్-ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్నియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం , పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం

# ఘనంగా మహాత్మా గాంధీ 76వ వర్ధంతి





**జహీరాబాద్, సూర్య న్యూస్ జనవరి 30**
జహీరాబాద్ మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా వివిధ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ . బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొని మహాత్మా గాంధీ అహింసా మార్గం ద్వారా దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా, మహాత్మా గాంధీ దేశాన్ని స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలలో నడిపించినవారు అని, ఆయన జీవితం ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేసిన ఒక ఆదర్శంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, పట్టణ నాయకులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతేకాక, జహీరాబాద్, మోగుడంపల్లి, న్యాల్కల్, ఝరసంఘం ,కోహీర్ మండలాల నాయకులు, బి.ఆర్.ఎస్ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం మొత్తంగా మహాత్మ గాంధీ తాత్త్వికాలపై మళ్లీ ఆలోచించి, ఆయన చూపిన మార్గం భారతదేశం కోసం ఎంత ముఖ్యమో గుర్తు చేసేలా జరిగింది.

## మాల్ లో మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 30** నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి 420 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వం కండ్లు తెరిపించాలని కేటీఆర్ పిలుపుతో భాగంగా గాంధీ విగ్రహానికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమం లో గొడకొండ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

## విలువైన వాహనం కన్పించిందా మాయం

### విలువైన వాహనాలే టార్గెట్...!



**నల్గొండ జనవరి 30 (సూర్య టుడే):** గత కొంత కాలం నుండి నల్లగొండ, మునుగోడు, చౌటుప్పల్, హైదరాబాద్ ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్న కేటుగాడిని అరెస్టు చేసిన నల్లగొండ టూ టౌన్ పోలీసులు. అతని వద్ద నుండి వద్ద నుండి రూ.5 లక్షల విలువైన(02) స్కూటీలు, (5) మోటార్ సైకిళ్ళు స్వాధీనము. ఈ కేసును చాకచక్యంగా నల్గొండ డిఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్గొండ %××% టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్. రాఘవ రావు ఆధ్వర్యంలో ఈ నేరస్థున్ని పట్టుబడి చేసి మోటార్ సైకిళ్ళు రికవరీ చేసిన నల్గొండ %××% టౌన్ యస్. ఐ. ఆర్. నాగరాజు, వారి సిబ్బంది శంకర్, బాలకోటి లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అభినందించారు.

## నూతన అధ్యక్షునిగా బోకుల శ్రీరాములు

### ఉద్యమకారునిగా ఎన్నో సేవలు అందించిన బొకుల శ్రీరాములు



**కొత్తూరు, సూర్య టుడే (జనవరి 30)**
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కొత్తూరు మండల నూతన అధ్యక్షునిగా బోకుల శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షునిగా వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శిగా జొల్లు బాలయ్య, కార్యదర్శి గా ఎమ్మే నరసింహ, ఎర్ర అర్జున్, ఎండి ఖయ్యూం ఖాన్, కోశాధికారిగా మామిడి దామోదర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ కమ్మరి ఓం ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా, ఈటమోని చెన్నయ్య, రేనట్లా దేవేందర్ గౌడ్, మీసాల రమేష్, కుర్ర మోహన్ నాయక్, తిమ్మాపూర్ నాగరాజు, అంబాటి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా పిన్నింటి రంగారెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి, తల్లోజు బ్రహ్మాచారి, దయ్యాల మల్లేష్, లను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బోకుల శ్రీరాములు మాట్లాడుతూ... కష్టపడి పనిచేసిన వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని దీనికి ఉదాహరణ నేనేనని తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకే ఈరోజు పదవులు దక్కుతున్నాయని ఆయన సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.ం

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

### ప్రారంభించిన ఏఎస్పీ సంజీవరావు



**జహీరాబాద్ సూర్య న్యూస్ జనవరి 30**
పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, జిల్లా అదనపు ఎస్పి సంజీవరావు క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ పోలీసు సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యాంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న విషయాన్నీ గుర్తు పెట్టుకోవాలన్నారు. డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖ అధికార, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి వైద్య చికిత్సలు చేసుకున్నరన్నారు. బాలాజీ ఆసుపత్రి, ప్రిన్స్ కంటి, దంత ఆసుపత్రి వైద్య బృందం చికిత్సలు చేసారు. కార్యక్రమంలో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఐలు శివలింగం, హనుమంతు, ఎస్సైలు కాశినాథ్, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్, ప్రసాద్ రావు, సతీష్, నరేష్, నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీకాంత్ కు తహసిల్దార్ రాములు ఎస్సై వెంకట్ రెడ్డి సన్మానం





**చండూర్ జనవరి 30 (సూర్య టుడే):** ఇటీవల టియుడబ్ల్యుజే-143 జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పోలగోని. లక్ష్మీకాంత్ కు గురువారం రోజు స్థానిక గట్టుప్పల్ మండల తాసిల్దార్ రాములు, ఎస్సై గుత్తా వెంకటరెడ్డి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన గట్టుప్పల్ మండల ఆంధ్రజ్యోతి విలేకరుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇ డం గణేష్, సురిగి స్వామి, బేరి లింగస్వామి, చెరుపల్లి రమేష్ నేత, తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించడం ఎంతో హర్షనియం



**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 30**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతూ ప్రత్యేక (స్పెషల్) తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సాయంత్రం పూట అల్పాహారం అందించడానికి ఉత్తర్వులు ఇవ్వడం ఎంతో సంతోషకరమని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎమ్. డి. అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్జారామ్ అన్నారు. ఈ సంధర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృజ్ఞతలు తెలియ జేశారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని, రాష్ట్రం లోని దాదాపు 4500ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 194 ఆదర్శ పాఠశాలల్లో సుమారు 1.90(ఒక లక్ష తొంబై వేల మంది) విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. విద్యార్థులకు అల్పాహారం అందించడం వల్ల విద్యార్థులు చదువుపై ఏకాగ్రతను పెంచుకుంటారన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ నాయకత్వంలో కూడ పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసారు. వారికి కూడ టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మహాత్మునికి ఘనంగా నివాళులు



**తుర్కయంజాల్, సాయి సూర్య :** తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కమిషనర్ అమరేందర్ రెడ్డి గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూస్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన పోరాటపటిమ గొప్పదని. హక్కుల సాధన కోసం శాంతియుత పోరాట మార్గమును ఆచరించారని, సత్యం అహింస గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలని. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ బిక్షపతి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ లు షేక్ మల్లిక, సుజాత పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.ం

## మహాత్మా గాంధీ విగ్రహం కి వినతి పత్రం



**చండూర్ జనవరి 30 (సూర్య టుడే):** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం రోజు మహాత్మ గాంధీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ గాంధీ పేరు పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ప్రజలకు చేయకుండా దొంగ హామీ ఇచ్చి ప్రజలను మోసాలు చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడం జరిగింది. అలాంటి ప్రభుత్వాన్ని మెడలు వంచి ఇచ్చిన హామీలు ఈయనప్పుడు ఇచ్చేదాకా పోరాటం చేస్తానని చెప్పినారు. మాజీ ఎమ్మెల్యే ప్రజల గురించి ఎంతవరకైనా పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొన్న చండూర్ మున్సిపాలిటీ చైర్మన్ చంద్రకళ వెంకన్న, మండల అధ్యక్షుడు బొమ్మరిబోయిన వెంకన్న, మున్సిపల్ అధ్యక్షుడు కొత్త పార్టీ సతీష్, టిఆర్ఎస్ నాయకులు జానయ్య సెట్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మధుసూదన్ రావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, మున్సిపల్ కన్వీనర్ ఇరిగి రామన్న, మండల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 30**
సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ప్రజాభవన్ లో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎలిమినేడు గ్రామానికి చెందిన జోగు విక్రమ్ కు 48000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మంచిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, జలంధర్ ఆర్క సురేష్, హనుమంత్, జంగయ్య, బలరాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 30** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించారు. గురువారంనాడు చింతపల్లిలో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి అరె వైశ్య సంఘం సోదరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర యాదగిరి మాట్లాడుతూ మహాత్మా గాంధీ తన జీవితాన్ని త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చారని ఆమహానుభావునికి ఘనంగా నివాళులు అర్పించామన్నారు. శాంతి, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతి పితామహుడు అహింసా మూర్తి మహాత్మా గాంధీ అని ఆయన సేవలు తరతరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ నారాయణ, తేరటిపల్లి రాములు, ఊరె కృష్ణయ్య, వి. కే శ్రీను, వందనపు ఆంజనేయులు, చెట్లపల్లి హరిప్రసాద్, ఆగీరు రవి, తేరేటిపల్లి శ్రీను,తేరటిపల్లి శ్రీకాంత్, ఎల్లంకి అశోక్, ఎం.డి ఖాలేద్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠువాది నిర్మూలనపై అవగాహన

**చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జెడ్ పి హెచ్ లలో అవగాహన**



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 30** నలగొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జాతీయ స్పర్శ్, కుష్ఠు వ్యాధి నిర్మూలనపై గురువారం రోజు అవగాహన కార్యక్రమాన్ని చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల వైద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టి వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అపోహలను దూరంచేసి కుష్ఠువ్యాధి బారిన పడిన ఎవరూ వెనుకబడి పోకుండా చూసుకుందామని అన్నారు.కుష్ఠువ్యాధి " మైకో బాక్టీరియా లెప్రే" అను బాక్టీరియా వలన వస్తుందని,శరీరంపై స్పర్శ లేని మచ్చలు, చర్మముపై రాగి రంగు మచ్చలు, పొడలు లావుగా మారి, నొప్పితో కూడిన నరాలు, కాళ్ళు లేదా చేతుల కండరాలలో బలహీనత, చేతులు పాదాలు నరాలలో తిమ్మిర్లుగా నొప్పి అనిపించి, పుండ్లు చేతులలో పాదాలలో ఉండటం, కనురెప్పలు పూర్తిగా మూసుకోలేక పోవడంచెవి తమ్మెలు మందంగా మారి పోవడం చర్మంపై, చెవి తమ్మెల పై బుడిపెలు ఉండటంఈ పై లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ గ్రంథాలయంలోమహాత్మ గాంధీ 77 వ వర్ధంతి



**షాద్నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ( జనవరి 30):** మహాత్మాగాంధి77,వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ గ్రేడ్-1 గ్రంథాలయంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన షాద్ నగర్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి జి శ్రీనివాస్, కే చంద్రశేఖర్, అల్వాల దర్శన్ గౌడ్, నీళ్ల రవీందర్ గౌడ్, రవి నాయక్, ఆలోన్ పల్లి రాజు గౌడ్ , తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# 420 రోజుల కాలం గడిచింది..420 హామిలమాటేమిటి?




**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 30** 420 అమలు కానీ హామీలిచ్చి అధికార గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు గురువారం మహాత్మా గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడలో గాంధీ విగ్రహానికి నివాళు లర్పించి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి 420 హామీలను నెరవేర్చేలా బుద్ధి రావాలని గాంధీకి వినతి పత్రాలు అందజేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి).
ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం మహాలింగేశ్వర స్వామి ఆలయానికి సౌండ్ సిస్టం బహుకరణ




**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (జనవరి 30) :** మనము సంపాదించిన దాంట్లో నుండి ఇతరులకు సేవ చేయడంలో ఆనందం ఉంటుంది అని రాములు గుప్తా అన్నారు. ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు వీరమల్ల రాములు గుప్తా . గురువారం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి రాముల గుప్తా తండ్రిగారైన వీరమల్ల సింహయ్య గుప్త పేరిట ఆలయా అర్చకుడు కుమారస్వామికి సౌండ్ సిస్టన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల సింహయ్య మనవాళ్ళు వీరమల్ల బాలస్వామి గుప్తా, వీరమల్ల శివకుమార్ గుప్తా, వీరమల్ల అనిల్ గుప్తా తోపాటు గ్రామస్తులు సూరం శేఖర్, బుర్రి మల్లేష్ గౌడ్, కుమ్మరి కరుణాకర్, వీరమల్ల రమేష్, ఇటమోని చెన్నయ్య, ఎండి రుక్మత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే:

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**చండూర్ జనవరి 30 (సూర్య టుడే):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో నూతనంగా నిర్మించిన సిపిఎం పార్టీ దిమ్మె జెండా ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ, దున్నేవాడికి భూమి కావాలని పోరాడింది ఎర్ర జెండా నే అని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాదం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని, రాజ్యాంగాన్ని మోడీ ఖుని చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత వైద్యం, సామాజిక న్యాయం, అందరికీ సమానత్వం కావాలని పోరాడుతున్నది ఎర్ర జెండా అని వారు కొనియాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు మాత్రమే అమలైందని, ప్రజలకు ఇచ్చిన మిగతా హామీలు కూడా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారుతున్నారు. కానీ ప్రజల బ్రతుకులు మారడం లేదని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక కాదు అని ఒకే విద్య, ఒకే వైద్యం అమలు చేయాలని, విద్య, వైద్యం వ్యాపారంగా మారాయని ఆయన అన్నారు. బూర్జువా పార్టీలు పెట్టుబడిదారుల కోసం పని చేస్తాయని, పేదలు , సామాన్యులు, రైతులు, కార్మికుల కోసం పోరాడేది ఒక ఎర్ర జెండా మాత్రమే అని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ,ఈ గ్రామంలోని చుట్టుపక్కల ప్రాంతాల లింకు రోడ్లకు నిధులు మంజూరు చేసి రోడ్లను బాగు చేయాలని ఆయన అన్నారు. ఈ గ్రామంలో ఉన్న సమస్యలు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడి కేంద్రం, బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఎక్కడైతే ఎర్రజెండా రాజ్యం ఉన్నచోట ప్రజలకు మేలు జరుగుతుందని, కెసిఆర్ 10 ఏళ్లలో 7 లక్షల కోట్లు అప్పు చేశారని, కాంగ్రెస్ ఏడాది పాలనలో లక్ష కోట్లు అప్పు చేశారని ఆయన అన్నారు. బిజెపిదేశానికి చాలా ప్రమాదమని, తెలంగాణలో బిజెపి వేగంగా పెరుగుతుందని బిజెపి కుతంత్రాలు ఎదుర్కొనేందుకు, పోరాటాలు చేసేందుకు సిపిఎం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే మద్దతిస్తాం అమలు చేయకపోతే పోటాలకు సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, కార్పోరేట్ స్కూల్, కార్పొరేట్ హాస్పిటల్స్ వ్యాపారంగా మారాయని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, వాటి పరిష్కారం కోసం ప్రజలు సన్నదం కావాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. అనంతరం నేర్మ ట గ్రామంలో 12 కుటుంబాలు సిపిఎం మాతృ సంస్థలో చేరారు. వారికి స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ప్రజాసంఘాల సభ్యత్వం కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిపిఎం మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కక్కునూరి నగేష్, కొత్తపల్లి నరసింహ, ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, టేకుల మెట్ల కృష్ణ, పడస బోయిన యాదగిరి , బుచ్చిరెడ్డి, అంతి రెడ్డి, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, నరసింహ, లక్ష్మమ్మ, యాదయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకలు

## సత్యం, అహింస ఆయుధాలతో పోరాడిన యోధుడు జాతిపిత ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు




**నాంపల్లి జనవరి 30 (సూర్య టుడే)**
సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాస ంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాలలో గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ 1920లో ఉప్పు సత్యాగ్రహం, 1930లో ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపి సత్యం ,అహింస లని ఆయుధాలుగా మలుచుకొని గాంధీ చొరవతో లక్షల మంది త్యాగాలతో 1947 ఆగస్టు 15 స్వాతంత్రం పొందారని అన్నారు. నవభారత నిర్మాణానికి మహా త్ముడి బోధనలే మార్గదర్శనీయమని, దేశం కోసం అత్యున్నత త్యాగాలను చేశారని అన్నారు. గాంధీ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

**-ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్**
**-బీఎస్పీ నాయకురాలు కంబాలపల్లి శాంత -ఈర్ల పల్లి జయ**



**యాచారం సూర్య న్యూస్ ( జనవరి 30):.** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, పోచారం గ్రామానికి చెందిన గడల మాధవి కుటుంబాన్ని బీఎస్పీ నాయకురాలు కంబాలపల్లి శాంత, ఈర్ల జయ గురువారం సందర్శించారు. మాధవి కి బాబు, ఇద్దరు పాపలు ఉన్నారు. ఆ కుటుంబానికి ఉండడానికి ఇల్లు కూడా లేదు, ఇప్పుడు పిల్లలను చదివించడానికి స్తోమత లేదన్నారు, ఆమెది నిరుపేద కుటుంబం, ఆమెకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మన కుటుంబాన్ని అధికారులు చొరవ తీసుకొని అందించాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ఎంతోమంది నిరుపేదలు ఉన్నారు. ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని బిఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు దిశగా పని చేయండి

**బిజెపి మండల అధ్యక్షులను, జిల్లా కౌన్సిల్ సభ్యులను సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి, (జనవరి 30):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన కొందుర్గు మండల బిజెపి మండల అధ్యక్షులు, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, చౌదరి గూడ మండల అధ్యక్షులు గడ్డమిది రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, కుమ్మరి మహేష్ ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాలువాతో నాయకులను సత్కరించారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అత్యధికంగాసర్పంచ్ లు ఎంపిటిసి లు గెలిచేవిదంగా పనిచేయాలని అన్నారు.ఈకార్యక్రమం లో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, బాల్ రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత వర్ధంతి వేడుకలు

**-గాంధీజీ పై మూడుసార్లు కాల్పులు -స్వాతంత్ర సమరయోధుడు**
**-1948 జనవరి 30 చీకటి రోజు**



**యాచారం సూర్య న్యూస్ ( జనవరి 30):.** ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ యాచారం మండల కేంద్రంలో 77వ వర్ధంతి వేడుకలను వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రొద్దుటూరు సురేందర్ గుప్తా ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. గురువారం పి ఆర్ జె ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా, రాజు, లక్ష్మణ్, ప్రవీణ్ కుమార్, నరేష్, రామాచారి పరమేష్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని కోరారు. 1948 జనవరి 30 న బీర్ల నివాసములో ప్రార్థన మందిరం సమావేశానికి వెళుతుండగా నాథూరామ్ గాడ్సే గాంధీ పై తుపాకీతో మూడుసార్లు కాల్పు జరిపారు. ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. గాడ్సేను పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. గాంధీజీ మరణం దేశానికి జనవరి 30న చీకటి రోజుగా గుర్తించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ ఎన్నిక

**కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్**



**షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్ ప్రతినిధి (జనవరి 30)** కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామనికి చెందిన కుమ్మరి మహేష్ భారతీయ జనతా పార్టీలో 2015 నుంచి భూత్ అధ్యక్షునిగా పనిచేశారు.మరియు పార్టీలో క్రియాశీల సభ్యునిగా కొనసాగుతూ 2017 లో భారతీయ జనతా పార్టీ మండల ఓబీసీ మోర్చా కార్యదర్శిగా పనిచేశారు మరియు 2020లో భారతీయ జనతా యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శిగాపని చేశారు. మరియు 2024 లో కేశంపేట మండల సభ్యత్వ నమోదు కో కన్వీనర్ గా పనిచేసి కేశంపేట మండలంలో భారతీయ జనతా పార్టీలో తగిన గుర్తింపు పొందుతూ.. కిందిస్థాయి నుంచి పని చేస్తూ నేడు 2025 సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మరియు పాలమూరు ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ కు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కి మరియు కేశంపేట మండల నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు పార్టీకి రుణపడి ఉంటానని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమ్మరి మహేష్ హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదు
## : వినయ్ సన్నీ గౌడ్




**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 రోజులు పూర్తి చేసుకున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకులు విభిన్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బ్రిస్బేన్, సిడ్నీ, మెల్‌బోర్న్, కాంబెర్ర, అడిలైడ్ లాంటి నగరాలల్లో ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా యూత్ వింగ్ కన్వీనర్ వినయ్ సన్నీ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యినప్పటికి ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విన్నీ తూముకుంట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్





**న్యూఢిల్లీ:** టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇక కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తాజారౌండ్‌లో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యింది. కార్యాచరణను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది. లేఆఫ్స్‌కు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే, తాజా రౌండ్‌లో ఎంతమందిపై ప్రభావం ఉంటుందన్నది మాత్రం తెలియరాలేదు.

## మూడో సెషన్‌లో లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. మూడుశాతం పెరిగిన సిప్లా..!



**న్యూఢిల్లీ:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలతో పాటు వడ్డీ రేట్లపై యూఎస్ రిజర్వ్ యథాతథంగా కొనసాగించిన నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఉదయం లాభాలతో మొదలైన మార్కెట్లు పొద్దంతా లాభాల్లోనే కొనసాగాయి. మూడో సెషన్‌లో సూచీలు స్వల్పంగా పతనం కాగా.. చివరి అరగంటలో మళ్లీ కోలుకొని లాభాల్లో ముగిశాయి. గురువారం ఉదయం సెన్సెక్స్ 76,598.84 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,401.13 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,962.88 పాయింట్లు వరకు చేరింది. చివరకు 226.85 పెరిగి.. 76,759.81 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 86.40 పాయింట్లు పెరిగి 23,249.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,051 షేర్లు లాభాను నమోదు చేశాయి. మరో 1,734 షేర్లు నష్టపోగా.. 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్ప్ లాభాలను ఆర్జించాయి. టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.4-2 శాతం మధ్య పతనం కాగా.. చమురు, గ్యాస్, పవర్, ఫార్మా, పీఎస్‌యూ, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు మధ్య పెరిగాయి. ఎన్ఎస్ఈలో ఫార్మాస్యూటికల్ దిగ్గజం సిప్లా మూడుశాతం లాభపడగా.. పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా రెండూ 2.76 శాతం వృద్ధి చెందాయి. బజాజ్ ఫైనాన్స్ 2.67 శాతం లాభపడింది. చమురు దిగ్గజం ఓఎన్‌జీసీ 2.45శాతం పెరిగింది.

## 2023లో ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనలకు కారణమైన వ్యక్తి దారుణ హత్య..!



**హైదరాబాద్ :** 2023లో స్వీడన్ ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ప్రతులను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర నిరసనలు, ఆందోళనలకు కారణ మైన సాల్వన్ మోమికా అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గురువారం స్వీడన్‌లోనే గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల్లో అతడు మరణి ంచాడు. ఈ విషయాన్ని స్వీడన్ మీడియా వెల్లడి ంచింది. అక్కడి పోలీసులు కూడా కాల్పుల్లో సాల్వన్ మోమికా మృతిచెందిన విషయాన్ని ధృవీకరించారు. క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా నాడు ఖురాన్‌ను తగులబెట్టి సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టారనే కేసులో స్టాక్ హెూమ్ కోర్టు ఇవాళ తీర్పు వెలువరించాల్సి ఉంది. ఇంతలో మోమికా హత్యకు గురికావడంతో తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది. సొడర్టల్జీ నగరంలో కాల్పులు జరుగుతున్నాయనే సమాచారం అందడంతో స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసులు వెళ్లేసరికి మోమికా రక్తపు మడుగులో పడివున్నాడు. అతడి ఒంటిపై తూటాల గాయాలు ఉన్నాయి. హుటాహుటిన అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సాల్వన్ మోమికా ఇస్లాం మతంపై ద్వేశంతో 2023లో స్వీడన్‌లోని పలు ప్రాంతాల్లో ఖురాన్ ప్రతులను తగులబెట్టి తన నిరసన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో ఇవాళ ఆయన హత్యకు గురయ్యాడు.

## అన్నం పరబ్రహ్మాం

లిఅన్ని దానాల కన్నా గొప్పదనం అన్న ప్రసాదం,
పూజ అన్న ప్రసాదం నిర్వహించిన నడికుడ రఘునాథ్ యాదవ్





**షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్ ప్రతినిధి (జనవరి 30):** అన్నం పరబ్రహ్మాం అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పది అని రఘునాథ్ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్‌పట్టణంలో అందే మోహన్ నిర్మించినశ్రీ శ్రీ శ్రీ బంగారుమైసమ్మ తల్లి దేవాలయం బైపాస్ రోడ్ షాద్ నగర్ గుడిలో శివ స్వాములకు అన్నప్రసాదం పూజా కార్యక్రమాలు నిర్వహించిన నడి కూడా రఘునాథ్ యాదవ్, వారు మాట్లాడుతూ.. మానవ జన్మ మహా గొప్పది ,,అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు. భగవంతుడు కోరే కోరిక ఒకటే భక్తులకు అన్న ప్రసాదం పేదలకు అన్నదానం వస్త్ర దానం, మనకు తోచిన విధంగా చేయాలని అన్నారు. అన్నదానం వస్త్ర దానం తో భగవంతుని ఆశీర్వాదం పొందుతామని అన్నారు. రఘునాథ్ యాదవ్ ను శాలువా తో సత్కరించి భగవద్గీత పుస్తకం అందజేసిన క్యామ మహేష్ స్వామి. ఈ కార్యక్రమంలో కె నాగరాజు అశోక్ యాదవ్ వెంకటేష్ యాదవ్, రవి యాదవ్, శివ స్వాములు పాల్గొన్నారు.

## తొక్కిసలాట ఘటన మరవకముందే కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం కాలిపోతున్న టెంట్లు




**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా తొక్కిసలాట ఘటన మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా పేరు గాంచిన ఈ కుంభమేళాలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సెక్టార్ 22లో ఛత్నాగ్ ఝూన్సీ ప్రాంతంలో నిర్మించిన టెంట్ సిటీలో గురువారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో డజనుకుపైగా టెంట్లు కాలిపోతున్నాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. కాగా, కుంభమేళా ప్రారంభమైన 18 రోజుల వ్యవధిలోనే అక్కడ అగ్నిప్రమాదం జరగడం ఇది మూడోసారి. తొలుత ఈనెల 19వ తేదీన మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఎల్పీజీ సిలిండర్ పేలడంతో సెక్టార్ 19లో మంటలు చెలరేగి 18 గుడారాలు ఆహుతయ్యాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. నల్లటి దట్టమైన పొగలు అలుముకోవడంతో అఖాడాల సమీపంలో భయాందోళన నెలకొంది. సాయంత్రం 4 గంటలకు మంటలు అంటుకోగా గంటలోపలే మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. ఆతర్వాత వారం రోజులకే అంటే ఈనెల 25వ తేదీన మరోసారి అగ్నిప్రమాదం జరిగింది. కుంభమేళాకు వెళ్లే ప్రధాన రహదారిలోని సెక్టార్ 2 సమీపంలోని పార్కింగ్ ఏరియాలో మంటలు చెలరేగాయి. అక్కడ విపరీతమైన వేడి కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు చెప్పారు. ఈ ఘటనలో ఓ కారు పూర్తిగా దగ్ధం కాగా, మరో కారు పాక్షికంగా దెబ్బతిన్నట్లు వెల్లడించారు. అయితే, ఈ రెండు ఘటనల్లో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఇక మౌని అమావాస్య సందర్భంగా 29వ తేదీ అంటే బుధవారం సంగమం వద్ద తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 30 మంది మరణించినట్లు యూపీ పోలీసు అధికారులు ప్రకటించారు. దాదాపు 40 మంది గాయపడ్డట్లు వెల్లడించారు. ఈ ఘటన మరవకముందే ఇప్పుడు మరోసారి అగ్నిప్రమాదం సంభవించడంతో యాత్రికులు గురవుతున్నారు.

## గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్ధాలు
## : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**నల్లగొండ :** రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పారీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021లోనే మా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని తెలిపారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదని తెలిపారు. కానీ, రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేసిందని విమర్శించారు. తెల ంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కరోనా సమయంలో కూడా రైతు బంధు క్రమం తప్పకుండా వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అని తెలిపారు. సుమారు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నదని మండిపడ్డారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కేజ్రీవాల్ నివాసం వద్ద చెత్త పోసిన స్వాతి మలివాల్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ:** రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ వినూత్నంగా నిరసన తెలిపారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నివాసం వద్ద చెత్త పోశారు. ఢిల్లీ అంతా చెత్తమ యంగా మారిందని, ఆప్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ప్రభుత్వంపై స్వాతి మలివాల్ మండిపడ్డారు. 'ఈ నిరసన ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా నేడు దారుణమైన స్థితిలో ఢిల్లీ ఉంది. ఢిల్లీలోని ప్రతి మూల మురికిగా ఉంది. రోడ్లు నాశనమయ్యాయి. మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. నగరం మొత్తం చెత్త కుండీగా మారింది. నేను అరవింద్ కేజ్రీవాల్‌తో మాట్లాడటానికి ఇక్కడికి వచ్చా. ఆయన గూండాలకు లేదా పోలీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, రోడ్డుపై చెత్త కుప్పపేరుకుపోయినట్లు వికాస్‌పురికి చెందిన మహిళలు తనకు ఫిర్యాదు చేశారని స్వాతి మలివాల్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినప్పటికీ, శుభ్రం చేసేందుకు ఎవరూ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో స్థానిక మహిళలు నిర్వహించిన పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. 'ఈ చెత్తను అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి తీసుకెళ్తాం. ఢిల్లీలోని ప్రతి ప్రాంతానికి ఆయన ఇచ్చిన ఈ మురికి బహుమతిని ఏమి చేయాలో అడుగుతాం. కేజ్రీవాల్ ఎంతమాత్రం ఆమ్ ఆద్మీ కాదు. ఆయనకు ఢిల్లీ వాస్తవాల గురించి తెలియదు' అని మీడియాతో అన్నారు. దీనికి ముందు మూడు లారీల చెత్తతో కేజ్రీవాల్ నివాసానికి వెళ్తానని ఆమె ప్రకటించారు. మరోవైపు ఒకప్పుడు అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన అనుచరురాలిగా ఉన్న స్వాతి మలివాల్ ఆప్ మద్దతుతో రాజ్యసభ ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఆ పార్టీకి, అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మారారు. గత ఏడాది మేలో కేజ్రీవాల్ ఇంటి వద్ద ఆయన అనుచరుడు దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాటి నుంచి అరవింద్ కేజ్రీవాల్, పార్టీ నేతలకు వ్యతిరేకంగా స్వాతి మలివాల్ గళమెత్తుతున్నారు.

## బీఆర్ ఎస్ కార్పొరేటర్లు అరెస్టు.. జీహెచ్ ఎంసీ మీటింగ్ రసాభాస



**హైదరాబాద్ :** గ్రేటర్‌హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగామారాయి. గ్రేటర్‌హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగా మారాయి. ఈ రోజు ఉదయం కౌన్సిల్ ప్రారంభం కాగానే బడ్జెట్‌పై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విపక్ష బీఆర్ ఎస్ సభ్యులు.. సమస్యలపై ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. పదే పదే తమ స్థానాల్లో నిలబడి మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బడ్జెట్ ప్రవేశ పెట్టడం కుదరదని తేల్చి చెప్పారు. ప్రజా సమస్యలపై ముందు చర్చించాలని పట్టుబట్టారు. దీంతో తొలుత కొద్ది సేపు మేయర్ విజయలక్ష్మి కౌన్సిల్‌ను వాయిదా వేశారు. తర్వాత సమావేశమైనప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాకపోగా.. బీఆర్ ఎస్ - కాంగ్రెస్ సభ్యుల మధ్య మరింత వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ సభ్యులు మేయర్ పోడియంను చుట్టుముట్టి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఆగ్రహించిన మేయర్.. బీఆర్ ఎస్ సభ్యులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరిని కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఈ సమయంలో స్వల్ప తోటులాట కూడా చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ సభ్యులను మేయర్ సస్పెండ్ చేశారు. కౌన్సిల్ నుంచి బయటకు వెళ్లాలని వారిని గద్దించారు. అయితే.. సభ్యులు బయటకు వెళ్లేందుకు ససేమిరా అనడంతో పాటు బైఠాయించారు. ఈ క్రమంలో మరోసారి కాంగ్రెస్, బీఆర్ ఎస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, జనవరి 31, 2025
www.sai suryaa.com

# ప్రజాసేవకే ప్రజల్లోనే.. ఉంటా...



- చిన్న వయసులోనే ప్రజా సేవకు ప్రజల ఆశీర్వాదం
- ప్రజల ఆశీర్వాదంతో ఐదేండ్ల పాటు సేవలు...
- అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యం...
- ఎమ్మెల్యే రంగారెడ్డి, రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాం రెడ్డి ల సహకారంతో వార్డు అభివృద్ధి..

**తుర్కయంజాల్, సాయి సూర్య :** ప్రజలిచ్చిన అవకాశం తో ఐదేండ్లపాటు కౌన్సిలర్ గా అందించిన సేవలు ఎంతో సంతృప్తి నిచ్చాయని టి. పి. సి. సి సభ్యులు,తాజా మాజీ కౌన్సిలర్ కాకుమన్ సునీల్ అన్నారు. కౌన్సిలర్ పదవి కాలం పూర్తయిన సందర్భంగా 18 వ వార్డు కాలనీవాసులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ సాయి సూర్య ప్రతి నిధి తో మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రజా సేవ చేయడానికి ప్రజలు ఆశీర్వదించారని ,అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు. గడిచిన ఐదేళ్లలో 18 వ వార్డులు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేశానన్నారు.వార్డు అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదని అన్నారు. భవిష్యత్తులోప్రజల ఆకాంక్ష మేరకు ఉన్నత పదవులు పొంది ప్రజా సేవకు పాటుపడతానని అన్నారు.కౌన్సిలర్ గా సేవచేసే అవకాశం కల్పించినందుకు వార్డు ప్రజలకు, పలు కాలనీల వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత ఐదేళ్ల కాలంలో సునీల్ అభివృద్ధి కోసం చేసిన కృషి చాలా గొప్పదని వారు పేర్కొన్నారు. 18వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసినందుకు సునీల్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే కాలంలో రాజకీయాలలో ఇంకా ఎదగి ప్రజా సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె.ఆరోగ్యం, చర్చ్ కమిటీ సభ్యులు అడ్డగట్ల రాజు , అశోక యూత్ ప్రెసిడెంట్ ఆకురాతి రాకేష్, 18వ వార్డ్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ పోలిశెట్టి వినయ్, కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.



















# పిల్లల ముందే మహిళపై అత్యాచారం.. ఆమెపై యాసిడ్ పోసిన వైనం



**గౌహతి:** గొడవ నేపథ్యంలో పొరుగున నివసించే వ్యక్తి ఒక మహిళ పిల్లల ముందే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చేతులు, కాళ్లు కట్టేసి ఆమెపై యాసిడ్ పోసి పారి పోయాడు.ఇంటికి తిరిగి వచ్చిన భర్త ఇది తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అస్సాంలోని కాచార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 22న పొరుగున ఉండే 28 ఏళ్ల వ్యక్తి, 30 ఏళ్ల మహిళ మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని ఆమె తిట్టింది.కాగా, కొన్ని గంటల తర్వాత మహిళ భర్త బయటకు వెళ్లినప్పుడు ఆ వ్యక్తి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. పిల్లల ముందే ఆ మహిళపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమె కాళ్లు, చేతులు కట్టేసి యాసిడ్ పోశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు ఇంటికి తిరిగి వచ్చిన భర్త తన భార్య పరిస్థితిని చూశాడు. పొరుగు వ్యక్తి అఘాయిత్యం చేసినట్లు, యాసిడ్ పోసినట్లు తెలుసుకున్నాడు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ మహిళను సిల్చార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు.కాగా, బాధిత మహిళ శరీరంపై యాసిడ్ గాయాలున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మెడికల్ రిపోర్ట్ వచ్చిన తర్వాత అత్యాచారం గురించి నిర్ధారిస్తామని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం వెతుకుతున్నట్లు వెల్లడించారు.

# డిజిటల్ మీడియాకు సైతం ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలి



**హైదరాబాద్:** ప్రతిక్షణం ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్న ఆన్‌లైన్ న్యూస్ మీడియా(వెబ్‌సైట్, యాప్)కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, పోతు అశోక్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్ హరీష్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్..త్వరలోనే ఆన్‌లైన్ మీడియాకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చే ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు స్వామి ముద్దం మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా డిజిటల్ మీడియా రంగం కీలక పాత్ర వహిస్తుందన్నారు. ఈ కొత్త మాధ్యమంలో అనేక మంది జర్నలిస్టులు పని చేస్తున్నారని చెప్పారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్మశాన వాటికలలో సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కృష్ణారావు



**కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 :** అల్లాపూర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అల్లాపూర్ డివిజన్ ముస్లిం ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేశా మన్నారు. అల్లా పూర్ డివిజన్‌లోని ముస్లిం శ్మశాన వాటికలలో సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. రేపు అధికారులతో కలసి శ్మశాన వాటికలను పరిశీలిస్తానని, ఆయా సమస్యలను పరిష్కరించేలా చర్య లు తీసు కుం టానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్ధిన్, మైనార్టీ నేతలు ఉన్నారు.

# బడ్జెట్ కోట్ మెరిల్ లైఫ్ సైన్సెస్‌లో కార్పొరేట్ స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సంజీవ్ భట్



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా వైద్య పరికరాల రంగం గణనీయమైన వృద్ధిని సాధించింది, రోగులకు మెరుగైన ఫలితాలు మరియు అవకాశాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆధునిక ఆరోగ్య సం రక్షణకు మూలస్తంభంగా మారింది. భారత దేశంలో, 21వ శతాబ్దం మొదటి త్రైమాసికం పరివర్తన చెందింది, దేశాన్ని అధిక-నాణ్యత, సరసమైన వైద్య సాంకేతికతలకు ప్రపంచ కేంద్రంగా నిలిపింది.ఈ పురోగతికి భారత ప్రభుత్వ ముందుచూపున్న కార్యక్రమాలు, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై బలమైన దృష్టి గణనీ యంగా మద్దతు ఇచ్చాయి. ఈ చర్యలు మెడ్‌టెక్ తయారీలో ఆవిష్కరణ, పెట్టుబడులు మరియు స్వావలంబనను ప్రోత్సహించాయి. కేంద్ర బడ్జెట్ సమీపిస్తున్న కొద్దీ, ఈ ఊపును కొనసాగించడానికి ఎగుమతులు మరియు పరిశ్రమ ఆధారిత ప్రోత్సాహకాలలో నిరంతర మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నాము.మెరిల్ వద్ద , జీవితాలను మార్చే ప్రపంచ స్థాయి పరిష్కారాలను అందించడం ద్వారా భారతదేశం యొక్క మెడ్‌టెక్ అభివృద్ధికి దోహదపడుతుండటం పట్ల సంతోషంగా వున్నాము. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో నాయకుడిగా భారతదేశం యొక్క స్థానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# మహిళపై నాలుగేళ్లుగా అత్యాచారం.. కాంగ్రెస్ ఎంపీ అరెస్ట్



**ఉత్తరప్రదేశ్ :**మహిళపై అత్యాచారం కేసులో ఉత్తరప్రదేశ్ చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాకేశ్ రాథోడ్ అరెస్టయ్యారు. బుధవారం రాకేశ్ అలహాబాద్ హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. పోలీసుల ముందు లొంగి పోవాలని ఆదేశించింది. అంతకుముందు సీతాపూర్ ఎంపీ ఎమ్మెల్యే కోర్టులో కూడా రాకేశ్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేశారు. అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది.అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు రాకేశ్ రాథోడ్ గురువారం ఉదయం పోలీసుల ముందు లొంగిపోయారు. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. రాకేశ్ రాథోడ్ గత లోక్‌సభ ఎన్నికల్లో సీతాపూర్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. ఈ క్రమంలో రాకేశ్ రాథోడ్.. పెళ్లి చేసుకుంటానని, రాజకీయ భవిష్యత్తు ఇస్తానని మాయ మాటలు చెప్పి గత నాలుగేళ్లుగా తనపై అత్యాచారానికి పాల్పడుతున్నాడని బాధితురాలు ఈ నెల 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎంపీ రాకేశ్ రాథోడ్‌కు, తనకు మధ్య ఫోన్ కాల్ వివరాలను, కాల్ రికార్డింగులను కూడా ఆమె పోలీసులకు అందజేశారు.

# అమెరికా విద్యార్థి వీసాల్లో మార్పులు... ఆ 7,000 మంది ఇండియన్స్ ఎక్కడ?




**అమెరికా :**అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ అక్రమ వలసదారులపై కీలకంగా దృష్టి సారించిన సంగతి తెలిసిందే.అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ అక్రమ వలసదారులపై కీలకంగా దృష్టి సారించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు అక్రమ వలసదారులను వారి వారి స్వదేశాలకు మిలటరీ విమానాల్లో పంపించేసిన ట్రంప్.. మరికొంతమందిని మాత్రం జైలుకు పంపించారు. ఈ సమయంలో ఇప్పుడు విద్యార్థులపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అవును... అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్.. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా.. దీనిపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సమయంలో చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. భారత్ తో పాటు దాదాపు 32 దేశాలకు చెందిన విద్యార్థులు విద్యార్థులు వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా స్పందించిన సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్ కు చెందిన జెస్సీకా ఎం.వాఘన్.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ ఛేంజ్ విజిటర్లు 2023లో వీసా గడువు ముగిసినా అమెరికాలో ఉంటున్నారని చెబుతూ.. ఈ విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్.ఎం. వీసాలు పొందినవారు అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో... బ్రెజిల్, కొలంబియా, చైనా, భారత్ దేశాలకు చెందిన విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారని.. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000గా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో.. మారుమూల ప్రాంతాలో ఉన్న అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియన్ ఎన్ ఫోర్స్ మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలని అన్నారు.ఈ సమయంలో... చదువు పూర్తయిన తర్వాత ప్రతీ విద్యార్థి స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని జెస్సికా ఎం. వాఘన్ వెల్లడించారు. ఇదే సమయంలో... హెచ్-1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సికా పేర్కొన్నారు.. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలని తెలిపారు.అయితే... గ్రీన్ కార్డ్ పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్ గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ఇదే సమయంలో.. ప్రస్తుతం అపరిమితంగా ఉన్న రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలని అన్నారు.కాగా.. అమెరికా పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకునేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేయగా.. వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్ లకు ఎఫ్-1 వీసాలు వాడతారు. ఇప్పుడు ఈ వీసాలు పొందినవారు అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు.

# ఈనాడుపై రూ.50 కోట్లకు దావా వేస్తా

## :మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**అమరావతి :**తనపై అసత్య కథనాలు ప్రచారం చేస్తోన్న ఈనాడు సంస్థపై రూ.50 కోట్లకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.తనపై అసత్య కథనాలు ప్రచారం చేస్తోన్న ఈనాడు సంస్థపై రూ.50 కోట్లకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో తాను 75 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించినట్లు తప్పుడు కథనాలు రాశారని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ఆయన ఆరోపించారు. ఆ భూమిని తాను 2001లోనే కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అండతో ఈనాడు తనపై అసత్యాలు ప్రచారం చేస్తోందని పెద్దరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన పెద్దిరెడ్డి ఈనాడు కథనాలను తప్పుబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఇలాంటి వార్తలు రాస్తున్నారని దుయ్యబట్టారు. తన పరువుకు భంగం కలిగించిన వార్తలు ప్రచురించినందుకు గాను పరువు నష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె కేసులో ఇదే విధంగా వ్యవహరించారని పెద్దిరెడ్డి గుర్తు చేశారు.మంగళంపేటలో తన కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్న భూములను 2001లో కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఉన్నాయని చెప్పారు. ఆ భూములపై చంద్రబాబు ప్రభుత్వం గతంలో విచారణ జరిపిందని, అటవీ భూములు లేవని క్లీన్ చిట్ ఇచ్చిందని తెలియజేశారు. రికార్డులు అన్నీ తనకు అనుకూలంగా చాలా స్పష్టంగా ఉన్నాయని, కానీ ఈనాడు అన్నీ వక్రీకరించి తప్పుడు కథనాలు రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడుపై చర్యలకు కోర్టును ఆశ్రయిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# వైసీపీలో మరో అసంతృప్త స్వరం.. కేతిరెడ్డి ఎందుకిలా?

**అమరావతి :**సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే పొలిటీషియన్ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి. తన అభిప్రాయాలను నిక్కచ్చిగా నిర్మొహమాటంగా చెప్పడం ఆయన స్టైల్. అధికారంలో ఉండగా, గుడ్ మార్నింగ్ ధర్మవరంతో హైలెట్ గా నిలిచిన ఆయన ఎన్నికల్లో అనూహ్యంగా ఓడిపోయారు. తాను ఎంత కష్టపడినా, ప్రభుత్వ విధానాల వల్లే పరాజయం ఎదురైందని భావిస్తున్న కేతిరెడ్డి తరచూ తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఇటీవల కాలంలో పార్టీ విధానాలను విమర్శిస్తూ ఆయన ప్రకటనలివ్వడం చర్చనీయాంశమవుతోంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా తర్వాత కేతిరెడ్డి పార్టీపై కేతిరెడ్డి సెటైర్లు వేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది.



పార్టీ విధానాల వల్ల రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని భావిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఇసుక, మద్యం విధానాల వల్లే ఓడిపోయామని వ్యాఖ్యానించిన కేతిరెడ్డి.. ఇప్పటికీ తమ పార్టీ మారలేదని తాజాగా వ్యాఖ్యానించారు. టీడీపీ కార్యాలయంపై దాడితోపాటు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు, చంద్రబాబు భార్య భువనేశ్వరి వ్యక్తిత్వంపై మాటల దాడిని గుర్తుచేసిన కేతిరెడ్డి వైసీపీ ఓటమికి ఇవే కారణాలుగా చెబుతున్నారు.ఎన్నికలు ముగిసి ఏడు నెలలు అవుతున్నా, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను కేతిరెడ్డి పదేపదే ఎత్తిచూపడం చర్చనీయాంశమవుతోంది. ఇటీవల పార్టీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా సమయంలోనూ స్పందించిన కేతిరెడ్డి.. కేసుల నుంచి తప్పించుకోడానికి సాయిరెడ్డి ఏమీ అతీతుడు కాదని చెప్పారు. సమయం చిక్కినప్పుడల్లా సొంతపార్టీపై విమర్శలు చేస్తున్న కేతిరెడ్డి.. ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని గతంలో సూచించారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ పనితీరుపైనా ప్రశంసలు కురిపించారు.

ఏదిఏమైనా తాజాగా కేతిరెడ్డి వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. వైసీపీ విధానాల వల్ల తనలా కష్టపడిన ఎమ్మెల్యేలు కూడా ఓడిపోవాల్సివచ్చిందని కేతిరెడ్డి ఆవేదనగా కనిపిస్తోంది. ఇసుక, మద్యం కుంభకోణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఇప్పటికే సీఐడీ, ఏసీబీ కేసులు నమోదు చేసింది. మైనింగ్ కుంభకోణంలో అప్పటి డైరెక్టర్ వెంకటరెడ్డి అరెస్టు అయ్యారు. ఇక మద్యం కుంభకోణంపై త్వరలో అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తప్పు తమదేనన్నట్లు కేతిరెడ్డి మరోసారి కామెంట్లు చేయడం వెనుక మర్మమేంటి? అంటూ అంతా ఆరా తీస్తున్నారు.

# వైఎస్ వెంకటరెడ్డి గనుల లీజు నిలిపివేత

**కడప :**వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి సమీప బంధువు వైఎస్ వెంకట్ రెడ్డికి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వైఎస్సార్ కడప జిల్లా వేములలో ఆయనకు కేటాయించిన బైరటీస్ గనుల లీజును తాత్కాలికంగా నిలిపివేసింది. గనుల మంత్రి రవీంద్రకు తెలియకుండా ఆ శాఖ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయొద్దంటూ ఆదేశాలు విడుదలయ్యాయి.గత ప్రభుత్వంలో తనకు బైరటీస్ గనులు కేటాయించాలని వైఎస్ వెంకటరెడ్డి చేసుకున్న దరఖాస్తును ఆమోదిస్తూ ఈ నెల 15న గనులశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదమైంది. ప్రస్తుత ప్రభుత్వానికి సమాచారం లేకుండా,




మంత్రికి తెలియకుండా వెంకటరెడ్డికి గనులు ఎలా

కేటాయిస్తారని టీడీపీ నేతలు లేవనెత్తారు. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే స్పందించారు.వైఎస్సాఆర్ జిల్లా వేములలో 9.55 హెక్టార్లలో బైరటీస్ తవ్వేందుకు వెంకటరెడ్డికి అనుమతి లభించింది. గనులశాఖ డైరెక్టర్ విచక్షణాధికారంతో వెంకటరెడ్డి దరఖాస్తును పరిశీలించి ఆయన కోరిన భూములను లీజుకిచ్చారు. ఈ లీజు పత్రాలను లీజుదారుడు, మైనింగ్ ఏడీ సంయుక్తంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సివుంటుంది. అప్పుడే లీజుకు ఒప్పందం కుదిరి చట్టబద్ధత వస్తుంది. అయితే ప్రభుత్వానికి తెలియకుండా గనులను లీజుకివ్వడంపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఈ ప్రక్రియను నిలిపేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# నాని హాయ్ నాన్న సినిమాపై కాపీ ఆరోపణలు.. కన్నడ నిర్మాత ఏమన్నాడంటే..?

నాని వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచింది హాయ్ నాన్న శౌర్యువ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. 2023 డిసెంబర్ 7న విడుదలైన ఈ మూవీ పలు విభాగాల్లో అవార్డులు కూడా అందుకుంది. అయితే తాజాగా హాయ్ నాన్న కాపీ రైట్ చిక్కుల్లో పడింది.అవనే శ్రీమన్నారాయణ, కిర్రిక్ పార్టీ లాంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించిన కన్నడ నిర్మాత పుష్కర మల్లిఖార్జునయ్య హాయ్ నాన్న మూవీపై కాపీ ఆరోపణలు చేశారు. హాయ్ నాన్న సినిమా తాను తెరకెక్కించిన 2020 కోవిడ్ టైంలో విడుదలైన కన్నడ చిత్రం భీమసేన నల మహారాజకు కాపీ అని







ఆరోపించారు. హాయ్ నాన్న మేకర్స్ అధికారికంగా రీమేక్ రైట్స్‌కు సంబంధించి ఎలాంటి అనుమతి లేకుండా సినిమా తెలుగులో రీమేక్ చేశారని పేర్కొన్నారు. మరి కన్నడ నిర్మాత ఆరోపణల నేపథ్యంలో నాని అండ్ శౌర్యువ్ టీం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కన్నడ చిత్రంలో హీరో తన లవ్ స్టోరీని చెప్పేందుకు హీరోయిన్‌ను రిసార్ట్‌కు పిలుస్తాడు. కథలో ఓ చిన్నారి కూడా ఉంటుంది. కొంచెం ఇదే తరహా లైన్ హాయ్ నాన్నలో కూడా కనిపించగా.. ఇందులో సన్నివేశాలను కొంచెం డిఫరెంట్ సెటప్‌లో చూపించినట్టు గమనించవచ్చు.

# బాయ్స్ తర్వాత మళ్లీ.. లీడ్ యాక్టర్‌గా మ్యూజిక్ డైరెక్టర్ థమన్


కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన బాయ్స్ సినిమాతో యాక్టర్‌గా తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సిద్దార్థ్, జెనీలియా కాంబోలో వచ్చిన ఈ చిత్రంలో మ్యూజిక్ బ్యాండ్ టీంలో ఒకడిగా నటించాడు థమన్. అయితే ఆ తర్వాత కంపోజర్‌గా మాత్రమే సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు.ప్రస్తుతం ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ కంపోజర్లలో




ఒకడిగా నిలిచానడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ స్టార్ కంపోజర్ మళ్లీ నటుడిగా మారబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం అధర్వ వన్ ఆఫ్ ది కీ రోల్‌లో నటిస్తోన్న ఓ తమిళ చిత్రంలో ఎస్ థమన్ లీడ్ యాక్టర్‌గా కనిపించబోతున్నాడట.దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్‌లో కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఇదే నిజమైతే థమన్ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది అంతటా ఆసక్తికరంగా మారింది. ఇటీవలే గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు థమన్. ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయినా మ్యూజిక్ పరంగా మంచి మార్కులు పడ్డాయి.ప్రస్తుతం ప్రభాస్‌తో రాజాసాబ్, పవన్ కల్యాణ్‌తో ఓజీ సినిమాలు చేస్తున్నాడు థమన్. అఖండ 2 కూడా లైన్‌లో ఉంది.

# ఒకే టైటిల్‌తో గందరగోళం.. పరాశక్తి టైటిల్ విషయంలో శివకార్తికేయన్, విజయ్ ఆంటోనీలో ఎవరు తగ్గేనో..?

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఒకే టైటిల్‌తో సినిమాలు రావడం కొత్తేమీ కాదు. కొన్ని సార్లు మాత్రం టైటిల్స్ విషయంలో సమస్య ఉండదు.. అయితే అప్పడప్పుడు మాత్రం వార్తల్లో నిలుస్తూ చర్చకు తెరలేపుతాయి. ఇంతకీ ఈ టాపిక్ ఎందుకు వచ్చిందంటే.. ? తాజాగా ఇద్దరు హీరోలు ఓ టైటిల్‌తో సినిమాలతో రావడం ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది.డిఫరెంట్ స్టోరీలతో ప్రేక్షకుల ముందుకొస్తుంటాడు బిచ్చగాడు ఫేం విజయ్ ఆంటోని . ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న 25వ చిత్రం 'పరాశక్తి' అరుణ్ ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు.అమరన్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ నటుడు శివ కార్తికేయన్ ఆకాశం నీ హద్దురా ఫేం డైరెక్టర్ సుధా కొంగర తెరకెక్కుతున్న చిత్రం ఎస్‌కే 25 చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి కూడా పరాశక్తి టైటిల్ ఫిక్స్ చేయగా.. టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ కూడా విడుదల చేశారు.అయితే విజయ్ ఆంటోనీ తమిళ్‌లో ఒక టైటిల్ పెట్టి.. తెలుగు సహా ఇతర భాషల్లో పరాశక్తి టైటిల్ పెట్టడం.. రెండు సినిమాల ప్రకటన కూడా ఒకే రోజు ఉండటంతో సర్వత్రా చర్చనీయాంశమైంది. సౌత్ సినిమా ఛాంబర్‌లో ఎప్పుడో పరాశక్తి టైటిల్‌ను రిజిస్టర్ చేయించానని విజయ్ ఆంటోనీ ఓ నోట్ విడుదల చేశాడు. మరో వైపు తాము




పరాశక్తి టైటిల్‌ను ఏవీఎం నిర్మాణ సంస్థ నుంచి తీసుకున్నట్టు సుధా కొంగర టీం ప్రకటించింది.మిగితా భాషల మాట అటుంచితే తెలుగు వెర్షన్‌లో మాత్రం సేమ్ టైటిల్ పెట్టడం గందరగోళం నెలకొంది. మరి ఈ రెండు సినిమాలు ఇదే టైటిల్‌తో విడుదలవుతాయా..? లేదంటే ఎవరైనా తగ్గుతారా..? అనేది చూడాల్సి ఉంది.

# హరిహరవీరమల్లుతో స్టెప్పులు.. పవన్ కల్యాణ్‌తో డ్యాన్స్ చేసే టాలీవుడ్ భామలు వీళ్లే..!





టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు.ఇప్పటికే మాట వినాలి బీటీఎస్ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తుంది. తాజాగా మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సాంగ్‌లో పవన్ కల్యాణ్‌తో పూజిత పొన్నాడ, అనసూయ భరద్వాజ్ డ్యాన్స్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని అనసూయ ఓ టీవీ రియాలిటీ షోలో చెప్పేసింది.అంతేకాదు ఇప్పటికే పవన్ కల్యాణ్‌కు అదిరిపోయే పాటలు కంపోజ్ చేసిన గణేశ్ మాస్టర్ మరోసారి ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేయబోతున్నాడట. ఎంఎం కీరవాణి మ్యూజిక్ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని సమాచారం. మొత్తానికి జ్యోతికృష్ణ ల్యాండ్ మార్క్‌గా నిలిచిపోయేలా ప్లాన్ చేశాడని అర్థమవుతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# సిండికేట్‌పై వర్క్ చేస్తున్నా.. కానీ ఆ వార్తలు అబద్ధం.. పుకార్లపై రాంగోపాల్ వర్మ

రీసెంట్‌గా సత్య సినిమా చూసినప్పుడు కన్నీళ్లొచ్చాయని, తాను ప్రేక్షకుల నమ్మకాన్ని కోల్పోయానని.. ఇక నుంచి తన స్థాయి ప్రమాణాలతో సినిమాలు చేస్తానని ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ప్రతిజ్ఞ చేశాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో 'సిండికేట్' పేరుతో రామ్‌గోపాల్‌వర్మ కొత్త చిత్రాన్ని కూడా ప్రకటించేసి అందరినీ షాక్‌కు గురి చేశాడు.అయితే అమితాబ్ బచ్చన్, వెంకటేశ్, ఫహద్ ఫాసిల్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ విషయంలో వివాదాస్పద ఫిల్మ్ క్రిటిక్ కమల్ ఆర్ ఖాన్ స్టేట్‌మెంట్‌పై స్పష్టత ఇచ్చాడు వర్మ. అవును.. నిజమే నేను సిండికేట్‌పై వర్క్ చేస్తున్నా. కానీ ప్రొడక్షన్ హౌస్, నటీనటులకు సంబంధించి వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం..అని ట్వీట్ చేశాడు.'అత్యంత భయంకరమైన జంతువు ఒక్క మనిషి మాత్రమే' అనే పాయింట్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు ప్రకటించి హాట్ టాపిక్‌గా నిలిచాడు.ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్నట్టు వార్తలు వస్తుండగా.. త్వరలోనే వర్మ కాంపౌండ్ నుంచి స్పష్టత వచ్చే అవకాశాలున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.




# ఇప్పుడు వాళ్లకు అవసరం.. బాలీవుడ్‌పై రెజీనా కసాండ్రా ఆసక్తికర వ్యాఖ్యలు



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో చాలా కాలం బాలీవుడ్‌దే హవా నడిచిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే రాను రాను హిందీ సినిమాల హవా తగ్గిపోయి దక్షిణాది చిత్రాల ఇమేజ్ పెరిగిపోయింది. ఇప్పుడు హిందీ సినిమాలో సౌతిండియన్ యాక్టర్లున్నారంటే క్రేజ్ అమాంతం పెరిగిపోతుందంటే.. దక్షిణాది యాక్టర్లు ఎలాంటి ప్రభావం చూపించారో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయం గురించి చిట్‌చాట్‌లో మాట్లాడింది రెజీనా కసాండ్రా మగిజ్ తిరునేని డైరెక్షన్‌లో అజిత్ కుమార్ నటిస్తోన్న పట్టుదలలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది రెజీనా. ప్రస్తుత పరిస్థితుల గురించి రెజీనా మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో గతంలో క్లిష్ట పరిస్థితులుండేవి. సౌతిండియన్ యాక్టర్లకు అక్కడ అవకాశాలు దొరకడం కష్టంగా ఉండేది. అప్పట్లో మీరు సౌత్ నుంచి వచ్చారని తెలిస్తే అవకాశాలు ఇచ్చేవాళ్లు కాదు. దీనికి భాషాపరమైన ఇబ్బందుకు కూడా కారణం కావొచ్చు. కానీ కరోనా తర్వాత ఇండస్ట్రీలో పరిస్థితులు మారిపోయాయి. సౌతిండియా యాక్టర్లకు వాళ్లు కూడా అవకాశాలిస్తున్నారు. తమ సినిమాలకు ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరవేయాలంటే దక్షిణాది నటీనటులను ఎంపిక చేయడం తప్పనిసరైందంటూ చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను హిందీ సినిమాకు సైన్ చేశానని.. త్వరలోనే వివరాలు కూడా షేర్ చేసుకుంటానంది. పట్టుదల సినిమాలో నాది పాజిటివ్ రోల్ లేదా నెగెటివ్ రోల్ అని మాట్లాడుకుంటున్నారు. ప్రేక్షకులకు నా పాత్ర గురించి ఆ విధంగా నచ్చిందని పేర్కొంది.

# స్టార్ యాక్టర్ చేతికి అనుపమ పరమేశ్వరన్ పరదా థియాట్రికల్ రైట్స్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా' మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది.కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హొంబ్యానర్



వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు.మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది.అనుపమ, దర్శన కేరళ నటీమణులు కావడం.. దుల్కర్ సల్మాన్‌కు కూడా హొం స్టేట్ కావడంతో మలయాళంలో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ అవుతుందనడంలో లేదు.

# సికిందర్ కాంబినేషన్ రిపీట్.. సల్మాన్‌ఖాన్‌తో వన్స్‌మోర్ అంటున్న రష్మికమందన్నా

గతేడాది పుష్ప 2 ది రూల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. ఈ భామ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఇప్పటికే ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌నటిస్తోన్న సికిందర్ సినిమాలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.కాగా ఈ భామ మరోసారి సల్లూభాయ్‌తో రొమాన్స్



చేయబోతుందన్న క్రేజీ వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో రాబోతున్న చిత్రం ఆట్లీ 6 సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్నాడు. ఈ మూవీలో కూడా రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందని, దీనికి సంబంధించి సైన్ కూడా చేసిందని బీటౌన్ సర్కిల్ టాక్.ఇదే నిజమైతే మరి అట్లీ రష్మికను సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పాపులర్ ప్రొడక్షన్ హౌస్ సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ఒక సినిమా విడుదల కాకముందే మరో ఒకే స్టార్ హీరో మరో సినిమాకు సంతకం చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రష్మిక మందన్నా.ప్రస్తుతం రష్మిక మందన్నా విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఛావా చిత్రంలో నటిస్తోంది. మరోవైపు శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 50150.0, at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.sai suryaadaily.com